"శ్రీమద్భగవద్గీత" – కొత్తక్రమం ముగింపులో ... సంకీర్తన – 20.12.2020

01. ఆలాపన : హే ... కృష్ణా ... ముకుందా ... మురారీ ॥

02. పల్లవి : జయ కృష్ణా ముకుందా మురారి ।
జయ గోవింద బృందా విహారీ ॥ ॥ జయ కృష్ణా ముకుందా ॥

03. చరణం : దేవకి పంట వసుదేవు వెంట । యమునను నడిరేయి దాటితివంటా ।
వెలసితివంట నందుని ఇంట । రేపల్లె ఇల్లాయెనంటా ॥
॥ కృష్ణా ముకుందా ॥

04. చరణం : నీ పలుగాకి పనులకు గోపెమ్మ । కోపించి నిను రోట బంధించెనంట ।
ఊపున బోయి మాకుల గూలిచి । శాపాలు బాపితి వంటా ... ॥
॥ కృష్ణా ముకుందా ॥

04. ఆలాపన : అమ్మా తమ్ముడు మన్ను తినేనూ । చూడమ్మా అని రామన్న తెలుపగా ।
అన్నా అని చెవి నులిమి యశోద । ఏదన్నా నీ నోరు చూపుమనగా ॥

05. ఆలాపన : చూపితివట నీ నోటను । బాపురే పదునాల్గు భవన భాండమ్ముల ।
ఆ రూపము గనిన యశోదకు । తాపము నశియించి జన్మ ధన్యతనాంచెన్ ॥
॥ జయ కృష్ణా ముకుందా ॥

06. చరణం : కాళీయ ఫణిపణ జాలాన ఝణఝణ । కేళీ ఘటించిన గోప కిశోరా ... ।
కంసాది దానవ గర్వాపహార । హింసా విదూరా ... పాప విదారా ॥
॥ కృష్ణా ముకుందా ॥

07. ఆలాపన : కస్తూరీ తిలకం లలాట ఫలకే । వక్షస్థలే కౌస్తుభం ।
నాసాగ్రే నవమౌక్తికం । కరతలే వేణుం కరే కంకణం ।
సర్వాంగే హరి చందనంచ కలయం । కంఠేచ ముక్తావళీం ।
గోపస్త్రీ పరివేష్ఠితో । విజయతే గోపాల చూడామణీం ॥

08. చరణం : లలిత లలిత మురళీ స్వరాళీ । పులకిత వనపాళీ గోపాళీ ।
విరళీకృత నవ రాసకేళీ । వనమాలీ శిఖిపించ మౌళి ॥
॥ కృష్ణా ముకుందా ॥

\- - -